క్లుప్తంగా

రూ.3లక్షలతో తాగునీటి బోర్లు ఏర్పాటు



పూజలు చేసి బోరు డ్రిల్లింగ్ పనులు ప్రారంభిస్తున్న నాయకులు

చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడి మండలంలోని శివరాం గ్రామంలో రెండు తాగునీటి హ్యాండ్ బోర్ల ఏర్పాటుకు డ్రిల్లింగ్ పనులను వైఎస్సార్‌సీపీ నాయకులు బుధవారం పూజలు చేసి ప్రారంభించారు. ఎస్సీ కాలనీ, రాజీవ్ కాలనీల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.3 లక్షలతో బోర్లు ఏర్పాటు చేస్తున్నట్లు నాయకులు తెలిపారు. గవిడి శ్రీధర్ బాబు, గవిడి దాలినాయుడు, వైస్ సర్పంచ్ రెడ్డి రామ్మూర్తి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

రేపు విద్యుత్ సరఫరా నిలిపివేత

జామి: మండలంలోని జామి, తాండ్రంగి విద్యుత్ ఫీడర్ పరిధి గ్రామాలకు శుక్రవారం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్‌శాఖ ఏఈ దేముడుబాబు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. విద్యుత్ లైన్ల మెయింటెనెన్స్ పనులు చేపట్టనున్న నేపథ్యంలో జాగరం, ఆలుగుబిల్లి, కొట్టాం, తాండ్రంగి, తానవరం, వి.బి.పేట, విజినిగిరి, లక్ష్మీపురం, పావాడ గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

నేటి నుంచి గీతాజయంతి ఉత్సవాలు

చీపురుపల్లిరూరల్: పట్టణంలోని గీతామందిరం వద్ద గీతాసత్సంగ సేవాసంఘం ఆధ్వర్యంలో గురువారం నుంచి శనివారం వరకు గీతాజయంతి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు గీతామందిర సభ్యులు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. 21న మధ్యాహ్నం 3గంటలకు భగవద్గీతపై వక్తృత్వ పోటీలు,.22న సామూహిక భగవద్గీత సంపూర్ణపారాయణం, 23న జ్యోతిప్రజల్వన, ఆధ్యాత్మిక ప్రవచనాలు తదితర కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు.

ఇంటర్ విద్యార్థినికి గాయాలు

శ్రీకాకుళం క్రైమ్: జిల్లా కేంద్రంలోని కొన్నావీధి పీఎస్ఎన్ఎం స్కూల్ సమీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇంటర్ విద్యార్థిని గాయపడినట్టు ట్రాఫిక్ ఎస్సై ఎస్.ఎస్.దొర తెలిపారు. విజయనగరం జిల్లా చీపురుపల్లి మండలం నిమ్మలవలస గ్రామానికి చెందిన చింతాడ రాజేశ్వరి (17) నగరంలోని ఆర్ట్స్ కళాశాలలో ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం చదువుతూ బీసీ సంక్షేమ వసతిగృహంలో ఉంటుంది. వసతిగృహంలో భోజనం చేసిన అనంతరం సైకిల్‌పై కళాశాలకు వెళ్తుండగా వెనుక నుంచి వచ్చిన ద్విచక్ర వాహనదారుడు ఆమెను ఢీకొట్టడంతో ప్రమాదం చోటుచేసుకుంది. రోడ్డుపై పడిపోయిన రాజేశ్వరికి కుడివైపున తలకు, దంతాలకు గాయాలయ్యాయి. వసతిగృహం సిబ్బంది, తోటి విద్యార్థులు అంబులెన్సులో రిమ్స్‌కు తరలించారు. విద్యార్థిని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై చెప్పారు.

కాలువ నిర్మాణం చేపట్టాలి

దత్తిరాజేరు: మండలంలోని కోమటిపల్లి వద్ద మూడో రైల్వే ట్రాక్ పనుల్లో భాగంగా రాణీ సర్కార్ సాగునీటి కాలువపై నిబంధనలకు విరుద్ధంగా కల్వర్ట్ నిర్మిస్తున్నారని వింధ్యావాసి, వి.కృష్ణాపురం గ్రామ రైతులు ఇరిగేషన్ అధికారులకు ఇటీవల ఫిర్యాదు చేశారు. దీంతో ఈపనులను ఇరిగేషన్ డీఈ పాండు, జేఈ రూప బుధవారం పరిశీలించారు.కల్వర్టు నిర్మాణం వల్ల వేల ఎకరాలకు సాగునీరు అందే అవకాశం లేదని, ఎవరి అనుమతి తీసుకొని నిర్మాణం చేపడుతున్నారని సంబంధిత కాంట్రాక్టర్ ప్రతినిధులపై అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పొలాలకు ఎలాంటి ఆటంకం లేకుండా సాగునీరు సరఫరా అయ్యేలా మళ్లీ కాలువ నిర్మించాలని వారికి ఆదేశించారు. సర్పంచ్ రంభ చంద్రశేఖర్, రైతులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు ట్యాబ్‌లు ఇస్తే..

మీకెందుకు అసూయ..?

- చంద్రబాబు, రామోజీరావుపై జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు ఆగ్రహం
- పేదల అభ్యున్నతే ధ్యేయంగా సీఎం జగన్ పాలన సాగుతోంది
- లచ్చింపేటలో ప్రభుత్వ భవనాల ప్రారంభం, భూపట్టాల పంపిణీ



సచివాలయ భవనం ప్రారంభోత్సవంలో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు,ఎమ్మెల్యే కడుబండి

లక్కవరపుకోట: సర్కారు బడుల్లో చదువుకునే పేద విద్యార్థులకు ప్రభుత్వం కార్పొరేట్‌స్థాయి విద్య, ట్యాబ్‌లు అందజేస్తుంటే టీడీపీ అధినేత చంద్ర బాబునాయుడు, ఈనాడు అధినేత రామోజీరావు తెగ బాధపడిపోతున్నారని, పేదలంటే వారికి ఎందుకు అంత అసూయ అని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ప్రశ్నించారు. మండలంలోని లచ్చింపేట సచివాలయం పరిధిలో సుమారు రూ.80 లక్షలతో నిర్మించిన సచివాలయం, రైతు భరో సా కేంద్రం, వెల్‌నెస్ కేంద్రం భవనాలను ఎస్.కోట ఎమ్మెల్యే కడు బండి శ్రీనివాసరావుతో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ చంద్రబాబునాయుడు, రామోజీరావుల మన వళ్లు మాత్రం ఇంగ్లిష్ మీడియంలో చదువుకుంటూ ట్యాబ్‌లు, ల్యాప్ టాప్‌లు, అధునాతన సెల్‌ఫోన్‌లు వినియోగించవచ్చని..పేద విద్యార్థులు మాత్రం ట్యాబ్‌ల్లో చదువు కుంటే వారికి తప్పుగా కనిపిస్తోందని మండిపడ్డారు. పేద విద్యార్థులు ట్యాబ్‌ల్లో తప్పుడు వీడియోలు చూస్తున్నారని అభాండాలు వేస్తూ ఎల్లోమీడియా తప్పుడు కథనాలు ప్రచురించడం, ప్రచారం చేయడం దారుణమన్నారు. పేదలు బాగుపడడం వారికి ఇష్టంలేదని స్పష్టమవుతోందని అన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పేదల అభ్యున్నతే ధ్యేయంగా పాలన సాగిస్తున్నారని చెప్పారు. దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి పేదల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయారని, ఆయన తనయుడు సీఎం జగన్ ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్సల వ్యయపరిమితిని కుటుంబానికి రూ.25 లక్షలకు పెంచి పేదల పక్షపాతి అని నిరూపించుకున్నారన్నారు.



రైతులకు భూపట్టాలు అందజేస్తున్న జెడ్పీ చైర్మన్, ఎమ్మెల్యే

సచివాలయ వ్యవస్థతో సేవలు చేరువ

గ్రామ సచివాలయ వ్యవస్థతో ప్రభుత్వ సేవలు ప్రజలకు చేరువయ్యాయని జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు అన్నారు. ఎల్.కోట మండలంలో 23 సచివాల యాలు ప్రజలకు సేవలందిస్తున్నాయని తెలిపారు. ఎమ్మెల్యే కడుబండి మాట్లాడుతూ పేదల జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే లక్ష్యంగా సీఎం జగన్ అనేక పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. లచ్చింపేట గ్రామంలోని 399 కుటుంబాలకు నాలుగున్నరేళ్ల వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో సుమారు రూ.9.26 కోట్లు వివిధ పథకాల రూపంలో అందించామన్నారు.

భూపట్టాల పంపిణీ

అసైన్డ్ భూములు కలిగిన లచ్చింపేట,భూమిరెడ్డి పాలెం గ్రామాలకు చెందిన 27 మందికి సంపూర్ణ భూ హక్కు పథకంలో భాగంగా శాశ్వత హక్కులు కల్పిస్తూ భూపట్టాలను జెడ్పీ చైర్మన్‌శ్రీనివాసరావు, ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ టి.కల్యాణ్‌చక్రవర్తి, పంచాయతీరాజ్ డీఈ స్వామినాయుడు, రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు, ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు, జెడ్పీటీసీ తూర్పాటి వరలక్ష్మి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గుమ్మడి సత్యనారాయణ, ఏఎంసీ చైర్‌పర్సన్ మూకల కస్తూరి, పంచాయతీరాజ్ జోనల్ ఇన్‌చార్జి ఎం.సత్యనారాయణ,జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ యడ్ల కిశోర్, ఎంపీటీసీ భూమిరెడ్డి స్వామినాయుడు, నాయకులు భూమిరెడ్డి రామారావు, బోకం అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ భవనం ప్రారంభం



అంగన్‌వాడీ భవనం ప్రారంభోత్సవంలో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు, నాయకులు

మెరకముడిదాం: మండలంలోని చినరవ్వాం గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం నూతన భవనాన్ని జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు బుధవారం ప్రారంభించారు. అలాగే గ్రామంలో 'గడప గడపకు మన ప్రభుత్వం' 'ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి' కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భం గా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ పార్టీలక తీతంగా రాష్ట్రంలో ప్రతీ ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. చినరవ్వాం గ్రామానికి బీటీ రోడ్డు నిర్మించామని చెప్పారు. 'ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి' కార్యక్రమంలో భాగంగా వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేశారు. నాయకులు తాడ్డి వేణుగోపాలరావు, కోట్ల విశ్వేశ్వరరావు, బూర్లె నరేష్‌కుమార్, కర్రోతు నాగేశ్వ రరావు, లావేటి సన్యాసినాయుడు తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి



క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తున్న డిప్యూటీ డీఈఓ వాసుదేవరావు

చీపురుపల్లిరూరల్(గరివిడి): విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని డిప్యూటీ డీఈఓ కె.వాసుదేవరావు అన్నారు. గరివిడి మండ లంలోని కొండలక్ష్మీపురం ఉన్నత పాఠశాలను బుధవారం ఆయన సందర్శించారు. ముందుగా రికార్డులను పరి శీలించారు. అనంతరం పాఠశాల నుంచి జాతీయస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థులు లోకేష్, కుసుమాంజలిని, రాష్ట్రస్థాయి హాకీ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయన అభినందించారు. క్రీడల్లో రాణించే వారికి మంచి భవిష్యత్ ఉంటుందని ఆయన అన్నారు. పదోతరగతి పబ్లిక్ పరీక్షలకు సమయం దగ్గరవుతోందని, ఇప్పటి నుంచే ప్రణాళికతో చదువుకుంటే మంచి ఫలితాలు సాధించవచ్చని విద్యార్థులకు సూచించారు. హెచ్ఎం పి.వి.బాబూరావు, పీడీ రమేష్,ఉపాధ్యాయులు ఆయన వెంట ఉన్నారు.

బయోమెడికల్ వేస్ట్ ట్రీట్మెంట్‌ప్లాంట్ ప్రారంభం



ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న మాజీ ఎంపీ ఝాన్సీలక్ష్మి, ఎమ్మెల్యే శ్రీనివాసరావు

వేపాడ: మండలంలోని కుమ్మపల్లి గ్రామ సమీపంలో బయో మెడికల్ వేస్ట్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ను మాజీ ఎంపీ బొత్స ఝాన్సీలక్ష్మి, ఎస్.కోట ఎమ్మెల్యే కడు బండి శ్రీనివాసరావు బుధవారం ప్రారం భించారు. ప్లాంట్ యజమాని వెన్నెల పూర్ణ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్లాంట్‌లో ప్రత్యక్షంగా 40 మందికి పరోక్షంగా 30 మందికి ఉపాధి కల్పించనున్నట్లు చెప్పారు. డీసీసీబీ చైర్మన్ వేచలపు వెంకట చిన రామునాయుడు, రాష్ట్ర కొప్పులవెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు, జెడ్పీటీసీ ఎస్.అప్పారావు,ప్రాంతీయ జోనల్ ఇన్‌చార్జి ఎం.సత్యనారాయణ, బొండపల్లి ఎంపీపీ చలంనాయుడు, జెడ్పీటీసీ రేపాక ప్రకాష్, ఏపీపీసీబీ అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

22న వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్ల పంపిణీ

- అంగన్‌వాడీ కేంద్రాలకు అద్దె డబ్బులు విడుదల



కలెక్టర్ నాగలక్ష్మి

విజయనగరం అర్బన్: గర్భిణులు, బాలింతల్లో రక్తహీనత నివారణలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఈ నెల 22న వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం కింద రేషన్‌కిట్లు పంపిణీ చేస్తామని కలెక్టర్ నాగలక్ష్మి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 1,372 కేంద్రాల పరిధిలో 15,076 మంది గర్భిణులు, బాలింతలకు కిట్లు పంపిణీ చేస్తామన్నారు. ఇప్పటివరకు సుమారు 9,318 కిట్లను ఆయా మండలాలకు పంపించామని చెప్పారు. మిగిలిన ఆరు మండలాలకు గురువారం నాటికి కిట్లు చేరుకుంటాయని తెలిపారు. ఈ కిట్లను శుక్రవారం ఆయా అంగన్‌వాడీ కేంద్రాల్లో పంపిణీ చేస్తారన్నారు. సచివాలయ ఇన్‌చార్జిల ఆధ్వర్యంలో సీడీపీఎస్ సూపర్‌వైజర్ల పర్యవేక్షణలో పంపిణీ జరుగుతుందని వివరించారు. అద్దె భవనాల్లో నడుస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలకు అద్దె విడుదల చేశామన్నారు.

కారును ఢీకొట్టిన లారీ

- మహిళకు గాయాలు

దత్తిరాజేరు: మండలంలోని పెదమానాపురం సంత సమీపంలో జాతీయ రహదారి వంతెన వద్ద కారును లారీ ఢీకొనడంతో మహిళకు గాయాలయ్యాయి. గజపతినగరం నుంచి రామభద్రపురం వైపు వెళ్తున్న కారును బొబ్బిలి నుంచి గజపతి నగరం వైపు వస్తున్న లారీ బుధవారం ఢీకొంది. ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న మహిళకు గాయాలయ్యాయి. ఆమెను వైద్యంకోసం 108లో గజపతినగరం సీహెచ్‌సీకి తరలించినట్టు పెదమానాపురం పోలీసులు తెలిపారు.

వైఎస్సార్‌సీపీలో సంస్థాగత నియామకాలు

విజయనగరం: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ సంస్థాగత నియామకాలకు శ్రీకారం చుట్టింది. పార్టీ అధినేత, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా పార్టీ అనుబంధ కమిటీలను నియమించింది. ఈ మేరకు పార్టీ కేంద్రకార్యాలయం ఆయా కమిటీ సభ్యుల వివరాలను వెల్లడించింది. జిల్లా క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షునిగా మకిరెడ్డి ఆశాజాన్, ఉపాధ్యక్షులుగా బిసాప్ కేజీ ఫిలోమెన్, సాధుసలోమి, ప్రధాన కార్యదర్శులుగా పండుయ బ్సాజు చౌదరి (విజయనగరం), ఎ.జయప్రకాష్ (నెల్లిమర్ల), టొంపల చినబాబు (చీపురుపల్లి), రెయ్యి సూరిబాబు (రాజాం), అలమండ చంద్రశేఖర్ (గజపతినగరం), ఎన్.ధనుంజయ నాయుడు (బొబ్బిలి), డి.సుదర్శన దేవప్రసాద్ (ఎస్‌కోట)లను నియమించారు. అలాగే, కమిటీలుగా కార్యదర్శులుగా 24 మందిని, సంయుక్త కార్యదర్శులుగా మరో 14 మంది నియామకమయ్యారు.

జిల్లా యువజన విభాగ కమిటీ ఇదే...

వైఎస్సార్‌సీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షునిగా సంగంరెడ్డి బంగారునాయుడు (విజయనగరం), ఉపాధ్యక్షులుగా బెల్లాన వంశీకృష్ణ (చీపురుపల్లి), పెనుమత్స సంతోష్‌కుమార్ (నెల్లిమర్ల), ప్రధాన కార్యదర్శులుగా తిరిమిరెడ్డి సూరిబాబు (చీపురుపల్లి), బోడసింగి ఈశ్వరరావు (విజయనగరం), గేదెల వెంకటరమణ (బొబ్బిలి), దండు సత్తిబాబు (ఎస్.కోట), చనుమల్లు తులసి (నెల్లిమర్ల), ఆర్.రమణ (గజపతినగరం)లు నియామకమయ్యారు. కార్యదర్శులుగా 22 మందికి, సంయుక్త కార్యదర్శులుగా 11 మందికి అవకాశం కల్పించారు.

దివ్యాంగుల విభాగంలో...

వైఎస్సార్‌సీపీ జిల్లా వికలాంగుల విభాగం అధ్యక్షునిగా దవడ కొండబాబు (విజయనగరం), ఉపాధ్యక్షులుగా మజ్జి సత్యనారాయణ(బొబ్బిలి), యలమల రామయ్యమ్మ (నెల్లిమర్ల), ప్రధాన కార్యదర్శులుగా కొర్నాన రమణ (విజయనగరం), పల్లిల గౌరునాయుడు (ఎస్.కోట), నడుపూరు అప్పలస్వామినాయుడు (నెల్లిమర్ల), కె.లక్ష్మణరావు (గజపతినగరం), మీసాల రామినాయుడు (చీపురుపల్లి), ఐ.సింహాచలం (బొబ్బిలి), టొంపల శ్రీను (రాజాం)లు నియామకమయ్యారు. కార్యదర్శులుగా 23 మందికి అవకాశం కల్పించగా... సంయుక్త కార్యదర్శులుగా మరో 14 మందిని నియమించారు.

రోడ్డు విస్తరణ పనుల పరిశీలన



రోడ్డు విస్తరణ పనులు, మెటీరియల్ నాణ్యతను పరిశీలిస్తున్న ఆర్అండ్‌బీ, క్వాలిటీ కంట్రోల్ అధికారులు

వేపాడ: మండలంలోని సోంపురం వయా వేపాడ -ఆనందపురం ఆర్అండ్‌బీ రోడ్డు విస్తరణ పనులను, నాణ్యతను ఆశాఖ ఎస్ఈ కె.విజయ రత్నం, డీఈ శ్రీనివాసరావు బుధవారం పరిశీలించారు. అధికారులు రోడ్డు నిర్మాణంతో పాటు రోడ్డు వేసేందుకు వినియోగించిన మిక్స్‌డ్ మెటల్ నాణ్యతను క్వాలిటీ కంట్రోల్ అధికారులు పరిశీలించారు. జేఈ కె.వి.రామన్ మాట్లాడుతూ రూ.35.37 కోట్ల ఎన్‌డీబీ నిధులతో ఈ రహదారి విస్తరణ పనులు చేపడుతున్నట్లు అధికారులకు వివరించారు. సోంపురం నుంచి ఆనందపురం వరకు 16.5 కిలోమీటర్ల మేర రోడ్డులో 54 కల్వర్టులు నిర్మించాల్సి ఉండగా, 51 కల్వర్టుల నిర్మాణం పూర్తి చేశామని, ఒక శ్లాబ్ కల్వర్టు నిర్మాణం పూర్తయిందని చెప్పారు. ఇప్పటికి 13 కిలోమీటర్ల మేర తారుపూత పనులు రెండుపర్యాయాలు పూర్తిచేశామని పేర్కొన్నారు. జేఈ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గ్రంథాలయాలను సద్వినియోగించుకోండి

- ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య



గ్రంథాలయ భవనం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే అప్పలనరసయ్య

దత్తిరాజేరు: గ్రంథాలయాలను నిరుద్యోగులు, విద్యార్థులు సద్వినియోగించుకోవాలని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య సూచించారు. దత్తిరాజేరులో రూ.25 లక్షలతో నిర్మించిన శాఖా గ్రంథాలయ భవనాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారి కోసం గ్రామీ ణ ప్రాంతాల్లోని అన్ని గ్రంథాలయాల్లో పుస్తకాలు అందుబాటులో ఉంచుతామని చెప్పారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ రెడ్డి పద్మావతి మాట్లాడుతూ జిల్లాలో మెరక ముడిదాం, డెంకాడ, దత్తిరాజేరులో గ్రంథాలయాలకు నూతన భవనాలు నిర్మించామని, త్వరలో అన్ని గ్రంథాలయాలకు సొంత భవనాలు నిర్మిస్తామని చెప్పారు.

పనులు పూర్తిచేసిన వెంటనే బిల్లులు

గ్రంథాలయ భవనం ప్రారంభోత్సవం అనంతరం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు, ప్రజాప్రతినిధులతో ఎమ్మెల్యే అప్పలనరసయ్య సమావేశమయ్యారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, కాలువల నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులు పూర్తయిన వాటికి వెంటనే బిల్లులు చెల్లించాలని పీఆర్ జేఈ రమను ఆదేశించారు. రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని మండలంలోని రైస్ మిల్లులకే కాకుండా పక్క మండలాల మిల్లులకూ పంపించాలని వ్యవ సాయ సిబ్బందికి సూచించారు. ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు, జెడ్పీటీసీ రౌతు రాజేశ్వరి, వైస్ ఎంపీపీలు బమ్మిడి అప్పలనాయుడు, మిత్తిరెడ్డి రమేష్, వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మంత్రి అప్పలనాయుడు,ఎంపీటీసీ కడుబండి సుధారాణి పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం



శింగరాయి ఆర్బీకేలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ వెంకటరావు, ఎంపీటీసీ రమణ

వేపాడ: బొద్దాం సుస్థిర వ్యవసాయకేంద్రం వద్ద ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ ఎర్రా రామసత్యవతి, సుస్థిర వ్యవసాయ కేంద్రం రీజనల్ కో–ఆర్డినేటర్ వెంకటరావు బుధవారం ప్రారంభించారు. అలాగే శింగరాయి రైతు భరోసా కేంద్రం(ఆర్బీకే) వద్ద కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ నిరుజోగి వెంకటరావు, ఎంపీటీసీ టి.వి.రమణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగించుకోవాలని సూచించా రు. ప్రభుత్వం మద్దతు ధర చెల్లించి ధాన్యం కొనుగోలు చేస్తోందని, రైతులు దళారులను నమ్మిమోసపోవద్దని చెప్పారు. స్థానిక నాయకులు, వీపీఏలు పాల్గొన్నారు.

ఇంటింటికీ సంక్షేమ ఫలాలు

- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యే కడుబండి



మహిళకు పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

శృంగవరపుకోట:

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అర్హతే ప్రామాణికంగా ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక శ్రీనివాసకాలనీలో బుధవారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహిం చారు. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి నాలుగున్నరేళ్ల వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో సంక్షేమ పథకాల ద్వారా ప్రతీ కుటుంబానికి కలిగిన లబ్ధిని వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ కుటుంబం సంతోషంగా ఉండాలన్న లక్ష్యంతో సీఎం జగన్ మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో నాయకుల ఇళ్ల చుట్టూ తిరిగి,జన్మభూమి కమిటీలను ప్రసన్నం చేసుకుంటేనే పథకాలు అందేవని గుర్తు చేశారు. ప్రస్తుతం ఆపరిస్థితులు లేవని, అర్హులకు వలంటీర్లు ఇంటికొచ్చి పథకాలు అందిస్తున్నారన్నారు. వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, ఎంపీటీసీ కడారి అప్పయ్య, ఎంపీడీఓ శేషుబాబు, ఈఓ కన్నబాబు, సచివాలయ కార్యదర్శి సాగర్, వార్డు మెంబర్ శేఖర్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మోపాడ కుమార్, స్టేట్‌ఫోక్ అకాడమీ డైరెక్టర్ వాకాడ రాంబాబు, పుణ్యగిరి ట్రస్ట్ చైర్మన్ పి.రామకృష్ణ, సర్పంచ్‌లు కూనిరెడ్డి వెంకటరావు, మంచిన శివకోటి, నాయకులు బుగత వెంకటేశ్వరరావు, కేత వీరన్న, జి.పైడితల్లి, కె.జయశంకర్, మామిడి బుజ్జి, ఎలమంచిలి అప్పారావు, సరిపల్లి రమణ, నాగరాజు, రాంబాబు, పి.జగదీష్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధికి సమప్రాధాన్యం

ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి సమప్రాధాన్యం ఇస్తున్నారని జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎస్.కోట ఎమ్మెల్యే కడు బండి శ్రీనివాసరావు, రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు, పలువురు ప్రజాప్రతినిధులు అన్నారు. ఎల్.కోట మండలంలోని లచ్చింపేట, కొత్తవలస మండల కేంద్రంలో, గుర్ల మండలంలోని పాలవలస, గంట్యాడ మండలంలోని నరవ గ్రామంలో 'ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి' కార్యక్రమం బుధవారం నిర్వహించారు.సచివాలయాల వద్ద పథకాల లబ్ధిని వివరించే డిజిటల్ బోర్డులను ఆవిష్కరించారు. అనంతరం ఆయా గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేశారు.

– లక్కవరపుకోట/కొత్తవలస/గుర్ల/గంట్యాడ



లక్కవరపుకోట :లచ్చిపేటలో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు, ఎమ్మెల్యే కడుబండి



కొత్తవలస: కొత్తవలసలో ఇంటింట ప్రచారం చేస్తున్న సర్పంచ్ రామస్వామి, నాయకులు



గుర్ల: పాలవలసలో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ అప్పలనాయుడు, నాయకులు సూర్యనారాయణరాజు, సన్యాసినాయుడు



గంట్యాడ: నరవ గ్రామంలో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ హైమావతి, జెడ్పీటీసీ నరసింహమూర్తి


జన్మదిన శుభాకాంక్షలు
వెలగాలి మీరు నూరేళ్ళు...
నిలవాలి మీ గెలుపు వెయ్యేళ్ళు....
అన్నా... నేడు మీ జన్మదినం....
5కోట్ల ఆంధ్రుల పర్వదినం.
సంక్షేమసారధికి శిరసాభివందనం....
తెలుపుతూ.... మీ... కడుబండి
కడుబండి శ్రీనివాసరావు
శాసనసభ్యులు, శృంగవరపుకోట
అన్నొచ్చాడు... అన్నీ ఇచ్చాడు ... అందరికీ ఇచ్చాడు...
(FROM THE PEOPLE... FOR THE PEOPLE... WITH THE PEOPLE..
గౌ॥శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గారు
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు